# వీర దీపావళి

## కె. వి. సత్యనారాయణాచార్యులు

ప్రతి గుండెలో దీప
కళిక వెలిగిందిరా!
ప్రతి గొంతులో విజయ
గీతి పలికిందిరా!

బ్రతుకు పున్నమి వోలె
పరవశించిందిరా!
చిమ్మ చీకటి వెలుగు
పుంతగా మారెరా!

దానవత దౌర్జన్య
మంతరించిందిరా!
శాంతి దాంతుల మాన
వత చిగురు లెత్తెరా!

మన జాతి ఘనకీర్తి
మిన్నుముట్టిందిరా!
భారతావని వెలుగు
బావుటా లెత్తెరా!

ఈ నాడు ప్రతి నరుడు
కృష్ణుడైనాడురా!
ప్రతి వనిత సత్యయై
తోడు నిలిచిందిరా!

నరకాసురులు నేల
రాలి పోతారురా!
దురితాలు ఘోరాలు
యిక సాగబోవురా!

ఒక కంటిలో భోగి
మంటలున్నాయిరా!
ఒక కంట స్వాతంత్ర్య
జ్యోత్స్న లున్నాయిరా!

ఇక నుండి ప్రతిదినము
దీపావళేనురా.
అణువణువులో సంత
సము నిండి కెగసెరా! *

శుభాశుభాలు అందరికీ అన్ని సందర్భాల లోనూ ఒకేవిధంగా తోచవు. శుభాగమనాన్ని తట్టుకొనగల శక్తి లోపించి అశుభం అనుభవించేవారు కొందరు ఉంటే అశుభ పరంపరను నిర్వికారంగా ఆహ్వానించే స్థిరచిత్తులు కొందరు ఉంటారు. ఏమైనా శుభాశుభాలను ఇదమిత్థంగా నిర్వచించగలవారు అరుదు. కాని, అశుభంగా ఒకరికి తోచేది వేరొకరికి శుభంగా పరిణమించితే!

---

"ఎలా ఉంది, శాయన్నా, మీవాడికి?"

"ఆఁ!" ఫీవర్ హాస్పిటల్ గేటులోంచి లోపలకు తొంగి చూస్తూన్న శాయన్న ఉలిక్కిపడి దృష్టి మరల్చాడు. చౌకీదారు వైపు చూసి, "ఈ దినం నయమేనే, బాబూ!" అన్నాడు

దూరంగా హాస్పిటల్‌లో డాక్టరూ, ఇద్దరు ముగ్గురు నర్సులూ గుమిగూడి ఉండడం కనబడింది.

నలుగురు మనుష్యుల మధ్య పడి ఉన్న మృతశరీరం చూస్తూ సమయం కోసం పక్క చెట్టుమీద వేచి ఉన్న రాబందులా చూసేడు ఓసారి

"ఇలా వచ్చేవేం?" చౌకీదారు తిరిగి ప్రశ్నించేడు.

మరోసారి ఉలిక్కిపడ్డాడు శాయన్న. మనసులో మాట చెప్పడానికి అతనికే అసహ్యం అనిపించింది అయినా ముందురోజు తిన్న తిండి కడుపులో పేగులు మాడుతున్నాయి అవకాశం వచ్చి కూడా పోతుందేమో? అందుకే అడిగేసేడు.

"రాము లొచ్చేడా ఇటు?"

"లేదు. ఈ వేళ పొద్దున్న వాళ్ళత్తారింటి కెళ్ళేడు కదా?"

తన చేయి దాటిపోదని శాయన్న మనసు కొంత కుదుటపడింది. లోపలనుండి ఎవరో పిలిస్తే చౌకీదారు లోపలకు వెళ్ళేడు

శాయన్న కాస్సేపు తచ్చాడి వెనక్కు వచ్చేసేడు పడమటి దిక్కు ఆకసంలో అలుముకున్న ఎర్రని కాంతి కళ తప్పి వెలవెలబోయి అప్పుడే నల్లగా కమిలిపోతూంది. తూర్పు దిక్కునుంచి చీకటి కిరణాలు నల్లని తెరను భూతలంమీదికి మోసుకొస్తున్నాయి. గుడ్డిలో మెల్లలా వెలిగిన పట్టణంలో దీపాలతోపాటు ఫీవర్ హాస్పిటల్‌కు ఇరువైపులా బిగించిన రెండు పెద్ద డిమ్ లైట్లు కూడా వెలిగేయి.

ఆ లైట్ల కాంతితో ఎలక్షీణమైన పొడుగాటి నీడ ఏర్పడి చిన్నదిగా అయిపోయి హాస్పిటల్‌లోకి పొడవుగా సాగిపోయింది.

ఆ నీడకు నిమిత్తమైన యువకుడు పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ ఖంగారుగా నడుస్తున్నాడు అతను అసాధారణమైన పొడుగు కాకపోయినా అసాధారణమైనంత సన్నగా ఉండడం మూలాన అలా కనిపిస్తున్నాడు. సదసత్సంశయ గోచరమైన అతని శరీరంపై టెరిలిక్ పాంటూ, టెరిలీన్ షర్టూ వదులుగా హేంగరుకు తగిలించిన బట్టల్లా వేలాడుతున్నాయి పదడుగులకు ఓసారి చేతిలో సంచీని మరో చేతిలోకి మార్చుకుంటూ, రెండో చేత్తో ముఖంమీద పడుతూన్న జుట్టును వెనక్కు తోసుకుంటున్నాడు. నీడ అతనినీ, అతను నీడనూ తరుముతూండగా అతను హాస్పిటల్లో మరో మూడు వార్డులు దాటి ముందుకు పోయేడు

మహాచి వార్డులో మెర్క్యురీ లైట్ కాంతిలో అతని కేవో కొత్త పరికరాలు కనపడి గుండె దడదడా కొట్టుకోవడం మొదలుపెట్టింది. దగ్గరగా వెళ్లి బయట ఉన్న స్తంభాన్నానుకొని ఒక్క రెండుసెకండ్లు ఆగేడు. ఏదో భయం అతని శరీరంలో విద్యుచ్ఛక్తిలా ప్రవహించింది కాళ్ళు నిలదొక్కుకోలేనంతగా వగడా వణకడం మొదలుపెట్టేయి.

బెడ్‌మీద పడ్డం వచ్చి ఉన్న పిల్లవాడి ముక్కుకు ఆక్సిజన్ సిలిండర్ కనెక్ట్ చేసి ఉంది సిలిండర్‌కూ రబ్బరు గొట్టానికీ మధ్య గాజుకుప్పెలోని నీళ్లలో సమవిరామంలో బుడగ ఉపరితలానికి వచ్చి పేలిపోతూంది ఆ పిల్లవాడినే చూస్తూ బెడ్‌మీద కూర్చుని అలలు అలలుగా వస్తూన్న దుఃఖానికి ఊగిపోతూంది ఒక యువతి. కన్నీటితో తడిసిపోయి నీరసంగా లోతుకు పోయిన ఆమె చెక్కిళ్లలో, యంత్రబద్ధమై నియమిత కాలంలో పైకెగుస్తూన్న ఆ బుడగల్లో, ఆ బెడ్ మీదకు కేంద్రీకృతమైన చుట్టుపక్కల వాళ్ళ సానుభూతి నిండిన చూపుల్లో అతను గుర్తించడానికి ఇష్టం లేని భయంకర సత్యం ఏదో ప్రతిబింబిస్తూంది.

మరో నాలుగు అడుగుల్లో అతను బెడ్‌వద్దకు చేరేడు. ఆ యువతి తలఎత్తి చూసి భోరున ఏడుస్తూ లేచి అతనిమీద వాలిపోయింది. అతని చేతిలో సంచి కింద పడిపోయి లోపలి కేరియర్ చప్పుడైంది. అతను నీరసంగా గోడ కానుకుని నిలబడ్డాడు

---

## యామిని

"ఏమైంది, పార్వతీ?" అన్నాడతను ఆందోళనగా

ఆమె నోట మాట రాక అలాగే ఏడుస్తూ ఉండిపోయింది

పక్కనుంచి వెడుతూన్న డాక్టర్‌ను పిలిచేడతను ఆత్రతగా

"సారీ! ది ఫైట్ ఈజ్ లాస్ట్" డాక్టరు అతని ముఖంలోకి చూసి ఒక్క క్షణం ఉండి వెళ్ళిపోయేడు

అతని గొంతులో ఏదో ఉండలా అడ్డు పడింది మరు క్షణంలో అతని కళ్లనిండా నిండిన నీళ్ళు అప్పటికే తడిసిన ఆమె చెక్కిలిమీద పడ్డాయి.

నాలుగు బెడ్స్ ఆవతల.


"ఎలా ఉందమ్మా, లక్ష్మికి?"

బెడ్ పక్కనే కూర్చొని ఉన్న ముసలావిడ లేచింది

"వచ్చేవా, నాయనా! ఇంత ఆలస్యమయిందేం?"

"ఆఫీసులో ఈ రోజు కొంచెం ఆలస్యమయింది

పరాభవ
దీపావళి కథల పోటీలో
ప్రత్యేక బహుమతి
పొందినది


నావు
నడిపే
జీవితం

లక్ష్మికి ఎలా ఉంది?''

అతడు చేతిలో ప్లాస్టిక్ బుట్ట కింద పెట్టేడు.

''చివరకు మధ్యాహ్నం విరేచనం అయింది. డాక్టర్ రెండు ఇంజక్షను లిచ్చేడు. పది పన్నెండు చెంచాల బత్తాయి రసం కూడా తాగింది.''

''డాక్టరేమన్నాడు?''

''నిన్నటికంటె చాలా నయమన్నాడు. జ్వరం కూడా కొంచెం తగ్గింది. అదీకాక ఈ వేళ ఎనిమిదో రోజుతే. ఈ రోజు గడిస్తే అమ్మవారు మన్ని దయ తలచినట్లే.''

పార్వతి ఏడుపు పెద్దగా వినపడి ఇద్దరూ అటు తల తిప్పి చూసేరు. ముసలావిడ వెంటనే అంది, ఆక్సిజన్ సిలిండర్ వైపు చూస్తూ: ''దాన్ని తీసుకెడితే ఇంక ఆఖరే. ఈ వేళ దాన్ని మూడుసార్లు తీసుకెళ్ళేరు. ముగ్గురూ పోయేరు.''

''ఇప్పుడు కూడా ఎవరైనా పోయేరా?''

''ఆఁ. మూడేళ్ల పిల్లవాడు పోయేడు. తండ్రి ఇంజనీరుగా పనిచేస్తున్నాట్ట. ఈ ఊరొచ్చి నెల కూడా కాలేదుట. ఇంతలో పాపం, పిల్లవాడికి ఇదొచ్చింది. మొగుడూ, పెళ్లాం ఇద్దరూ చిన్నవాళ్లే. ఒక్కడే కొడుకు. ఇటువంటి వెప్పుడూ చూసినవాళ్లూ, చేసిన వాళ్లూ కాదు. అతను పది లంఖణాలుట. నిన్ననే పథ్యం తిన్నాడు. అలాగే పాపం, పొద్దున్నాసాయంత్రం కేరియర్ తెస్తున్నాడు. ఆ అమ్మాయి మరీ బెంబేలు పడి పోయింది. వారం రోజులనుంచి ఒక్క రోజూ కడుపు నిండా తినలేదు. కంటి నిండా నిద్ర పోలేదు. అస లా అమ్మాయి కేమయినా అవుతుందేమోనని భయం వేసింది నాకు.'' కొంచెంసేపు అలాగే చూసి, ''నేను వస్తానమ్మా!'' అని అతను వెళ్లిపోయేడు. ముసలావిడ చనిపోయిన పిల్లవాడి దగ్గరకు వచ్చింది.

నీళ్ళ నిండిన తన కళ్లను తుడుచుకుంటూ ఆ యువకుడు భార్యను ఓదార్చడానికి వ్యర్థప్రయత్నం చేస్తున్నాడు.

ముసలావిడ ముందుకు వచ్చింది.

''పోయిన పిల్లాడికోసం ఏ మేడుస్తావు,తల్లీ! నీ ఆయన్ను చూడు. ఎంత నీరసంగా ఉన్నాడో! మంచీ చెడ్డా వస్తూంటాయి. ఇంత డీలా అయిపోతే ఎలా? ముందు నీ మొగుణ్ణి చూసుకో. పిల్లలు ఈ వేళ కాక పోతే రే పొస్తారు.''

ఆమె కళ్ళ తుడుచుకొని మగడివైపు చూసింది. అతను నీరసంగా పక్కనున్న స్టూలుమీద కూర్చుండి పోయేడు.

మెల్లగా అందరూ తలో మాటా అని ఆమెను ఓదార్చడం మొదలుపెట్టేరు.

ఇంతలో హడావిడిగా డాక్టరూ, నర్సులూ మశూచి వార్డు చివరి వైపు వెళ్లేరు. ఓ నర్సు వచ్చి ఆక్సిజన్ సిలిండర్ పిల్లవాడికి డిస్కనెక్ట్ చేసి అటు తీసుకొని పోయింది.

ఆ యువకుడు లేచి, ఇంజక్షన్ సిరెంజి, సూదులూ మరగిస్తున్న నర్సు దగ్గరికి వెళ్లేడు.

''సిస్టర్!'' ఆమె తలెత్తింది.

''ఇప్పుడు మేమేం చేయాలి?''

''డాక్టర్ డెత్ సర్టిఫికెట్ ఇస్తారు. తీసుకోండి. పిల్లవాణ్ణి మీరు తీసుకొని పోవచ్చు.''

కొంచెంసేపు అతను మాట్లాడలేదు. ''మేమీ ఊరికి కొత్తగా వచ్చేం. అదీగాక మే మిటువంటివి ఎప్పుడూ ఎక్స్పీరియన్స్ కాలేదు. మరో దారేం లేదా?''

''ఇక్కడకు దగ్గరలోనే మ్యునిసిపల్ బరియల్ గ్రౌండ్స్ ఉన్నాయి. ఇవన్నీ చేసేందుకు ఓ మనిషి ఉన్నాడు. అన్నీ అతనే చేస్తాడు. కావాలంటే పిలి పిస్తాను.''

''ప్లీజ్!''

ఆమె వెంటనే చెత్త పోగుచేస్తూన్న ఓ కుర్రవాణ్ణి పిలిచి, ''శాయన్నను తీసుకొనిరా!'' అని చెప్పింది. ఆ యువకుని వైపు తిరిగి, ''మీరు కూర్చోండి. అత నొస్తాడు. డబ్బు విషయం ముందు మాట్లాడుకోండి'' అని చెప్పి, ''మీరామె హెల్త్కు చాలా కేర్ తీసుకోవాలి. ఆవిడ ఒక్క రోజూ సరిగా నిద్రపోలేదు, తినలేదు'' అని అంది.

అతను తల ఆడించి వెళ్లిపోయి కూర్చున్నాడు రెండు మోకాళ్లమధ్య ముఖం దాచుకుని.

మరో రెండు నిమిషాల తరవాత ''సార్!'' అన్న పిలుపు విని అతను తలెత్తేడు.

''శాయన్నొచ్చేడు.''

శాయన్న వైపు చూశాడతను.

మసి బొగ్గులా నల్లని శరీరం, పెద్ద గోచీ, జడలు కట్టుకొనిపోయి మెడమీద పడుతూన్న ఎర్రని రాగి జుట్టు, మూతిని కప్పుతూ క్రిందికి వాలి ఉన్న మీసం, కుడిచేతికి సన్నని వెండి కడియం—శాయన్నను చూడ గానే చిరుగంటలు మోగుతూన్న, నల్లని దున్నపోతు గుర్తుకు వచ్చి జీవన్మరణాలకు రాయబారిలా కన బడ్డాడు.

''అన్నీ చెప్పేవా అతనితో?''

''ఆఁ!'' అని ఆ కుర్రవాడు వెళ్ళిపోయేడు.

శాయన్నతో ఎలా మాట్లాడాలో తెలియలేదతనికి. కొంచెంసేపు ఉండి, ''ఎంత తీసుకుంటావు?'' అన్నాడు.

''పది రూపాయిలండి.''

''సరే!''

శాయన్న మంచం దగ్గరకు వెడుతూంటే అతని భార్య పెద్దగా ఏడ్వడం మొదలు పెట్టింది.

అతను లేచి ఆమెను చేయిపట్టుకుని తనవైపు తిప్పుకున్నాడు. శాయన్న ఒకసారి పిల్లవాడి ఒంటిమీది దుప్పటి తీసి సరిగా కప్పేడు. శాయన్న దుప్పటి తీయ గానే వికృతంగా భయంకరంగా కనబడింది పిల్లవాడి శరీరం. పొటాషియం పెర్మాంగనేట్ సొల్యూషన్ మచ్చలూ, నల్లగా మారిన పొక్కులూ చూడగానే అతని ఒళ్ళు జలదరించింది. అతను రోజూ కేరియర్ తెచ్చి నప్పుడు అడిగేవాడు భార్యను పిల్లవాణ్ణి చూపించ మని. ''మీరు భయపడతారు. చూపించను'' అని బట్ట కప్పేది ఆమె.

ఒక నర్సు అటు వెడుతూ ఎదురయిన నర్సుతో చివరి బెడ్మీది స్త్రీ చనిపోయిందని చెప్పింది. శాయన్న కళ్ళు పెద్దవి చేసుకొని వెనక్కు తిరిగిచూసి తల తిప్పు కున్నాడు.

చివరకు అన్నీ సర్ది శాయన్న ఒకసారి మోకాళ్లమీద కూర్చొని కళ్ళుమూసి రెండు చేతులూ జోడించి, ఆ పిల్లవాడి శరీరాన్ని కళ్లకద్దుకొని చేతుల్లోకి తీసు కొన్నాడు.

శాయన్న ముందుకు నడుస్తూంటే ఆమె హృదయ



శ్రీ పి. గణపతి శాస్త్రి

## 'విశాల నేత్రాలు' నవలకు బహుమతి

ప్రముఖ కవి, రచయిత అయిన శ్రీ పిలకా గణపతి శాస్త్రి రచించిన నవల 'విశాల నేత్రాలు' 1966 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి అందుకొన్నది.

ఆధునిక ఆంధ్ర సాహిత్యానికి అకాడమీ బహుమతులు ఇచ్చే పథకం క్రింద 1966 వ సంవత్సరానికి ఈ దిగువ పేర్కొన్న మూడు రచనలకు 1,116 రూపాయల చొప్పున బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించినట్లు అకాడమీ ఇటీవల ప్రకటించింది:

నవల — విశాల నేత్రాలు. రచన: శ్రీ పిలకా గణపతి శాస్త్రి

కవిత్వం — ఆంధ్ర పురాణం. రచన: శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి.

కథ — రాచకొండ విశ్వనాథ శాస్త్రి కథలు. రచన: శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి.

శ్రీ పిలకా గణపతి శాస్త్రి ప్రస్తుతం ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సహాయ సంపాదకులుగా ఉన్నారు. *

విదారకంగా విలపిస్తూంది. యువకుని కళ్ల వెంబడి కూడా నిర్విరామంగా కన్నీళ్లు కారిపోతొచ్చాయి. శాయన్న కొంత దూరం నడవగానే ఆమెను కూర్చోబెట్టి అతను కూడా వెనకాలే వెళ్ళేడు అప్రయత్నంగా.

నల్లని చీకటిలో మరింత నల్లగా కనబడుతూ పెనుగాలికి వికృతంగా ఊగుతూన్న చెట్లు విరబోసిన మృత్యుదేవత జుట్టులా ఉన్నాయి.

శాయన్న వెనకనే నీరసంగా అడుగు లేసుకుంటూ నడుస్తూన్న అతనికి స్కూలు రోజుల్లో చదువుకున్న ఏదో పద్యం గుర్తుకు వచ్చింది. జీవం అనే మధువును సేవించి, అయినా కాకపోయినా మృత్యువును విషాదంగా భావించుకొని దానికి దూరంగా ఉండగలుగుతూన్నందుకు సంతృప్తి చెందుతూన్న జీవుడి ఆనందం ఎంత కాలం నిలుస్తుంది? ఈ పానశాలలో కొత్తగా వచ్చేవారికి చోటు చేయక తప్పదు. తాము తొలగక తప్పదు.

శాయన్న పక్కకు తిరిగి ఒక గుడిసె ముందు ఆగిపోయేడు. కొద్ది అడుగుల దూరంలో అతనుకూడా ఒక వేపచెట్టు నానుకుని నిలబడిపోయేడు. శాయన్న పిల్లవాడి శరీరాన్ని కిందపెట్టి అతనికి చుట్టిన దుప్పటి తీసి ఇంకో చిన్న గుడ్డ చుట్టి లోపలకు వెళ్ళేడు.

'అతను దాన్ని వాడుకుంటాడా?' వేపచెట్టు నానుకుని ఉన్న అతని మనస్సులోని అంతటి విషాదంలోనూ జుగుప్స అలుముకుంది.

"నీకోసం ఆ పంతులు మల్లా వచ్చిండు." ఒక స్త్రీ కంఠం. మళ్లీ వెంటనే, "ఇదెంత కుదిరింది?" అని అడిగింది.

"పది రూపాయిలు."

"అబ్బా!"

"ఆల్లేదో మంచి కొలువు సేత్తున్నట్టున్నారు. సిన్నోల్లు. ఆల్లకేమీ తెలీదు."

"దీనితో బియ్యం తెద్దామనుకున్నాను. పంతులు ఇప్పుడే మళ్లీ వత్తానన్నాడు."

"ఆయన కెంతియ్యాలి?"

"పది రూపాయిలు. మీ అమ్మ సచ్చి నెల రోజులవుతూంది. అసలు సావు పైసలు అప్పెట్టనే కూడదు. సచ్చినదానికి ఇంతకూడా సెయ్యలేక పోతున్నాం ఆయన కిచ్చెయ్యి."

"సరే. ఇచ్చెయ్యి పంతులుకు. ఇంకొకామె సని పోయింది. ఆమెకు దిక్కూ మొక్కూ లేరు. అక్కడ తీసుకొన్న పైసలతో బియ్యం తెచ్చుకోవచ్చు"

"జల్దీ పో మరి! రాములు గాడొత్తాడేమో?"

"ఆడు అత్తారింటికి పోయిండంట. ఏం పికర్లేదు. గాదీపం ముట్టించు."

మరో నిమిషంలో శాయన్న ఓ చేతిలో గునపమూ, అద్దాల్లాంతరూ తీసుకువచ్చి రెండో చేత్తో పిల్లవాణ్ణి రెండో చేతిలోకి తీసుకొని గుడిసె పక్కనుంచి ముందుకు నడిచి వెళ్లిపోయేడు.

అతను కదలలేక—వేపచెట్టు దగ్గర అలాగే నిలబడ్డాడు క్రమంగా దూరంగా పోయిన శాయన్న చేతిలో దీపం ఒక్కటే కనబడుతూంది. కొంత దూరం వెళ్లి దీపం అక్కడ ఆగిపోయింది. దీపం పక్కనే పెట్టిన పిల్లవాడి శరీరం గుడ్డలో చుట్టబడి కనబడుతూంది.

పదిహేను నిమిషాలు దానివైపు అతను దృష్టి మరల్చకుండా చూసేడు. తెల్లని పదార్థం అక్కడ మంచి కదిలింది. మరి కనబడలేదు. బహుశా గొయ్యి తియ్యడం అయిందేమో? అందులో పెట్టేసి ఉంటాడు. కన్నీటి తెరలు కప్పగా అతని కళ్లకు దీపం చెదిరిపోతూ కనిపించింది. కళ్లు తుడుచుకుని కనురెప్పలు లాగుతూంటే కొంచెంసేపు కళ్లు మూసుకున్నాడు. తిరిగి కళ్లు తెరిచేటప్పటికి దీపం ముందుకు వస్తూంది.

"శాయన్నొచ్చాడా, మల్లమ్మా?" గుడిసె దగ్గర బహుశా పంతులు కావచ్చు.


"అడుగో! ఒస్తుండు."

శాయన్న వస్తూనే గునపం, దీపం కింద పెట్టేడు.

"రెండొద్దులుండరాదా, పంతులూ!" అన్నాడు శాయన్న.

"మావాడు రేపు స్కూలు జీతం కట్టాలిరా. ఎలాగోలాగు నువ్వియ్యాలి. రెండు నెల్లనుంచి కట్ట లేదు. రేపు కట్టకపోతే పేరు కొట్టేస్తారు."

"నడు. ఆడ తీసుకొనిత్తా!" అని శాయన్న



చిత్రం—ఎ. కోటేశ్వర్ (హైదరాబాదు-20)

రెండడుగులు ముందుకేసి వేపచెట్టు దగ్గర యువకుణ్ణి చూసి, "పాపం! అయ్య ఈడకే వచ్చిండు" అని ఆగేడు.

వెంటనే అతను జేబులోంచి పది రూపాయల కాగితం తీసి శాయన్నకు ఇచ్చాడు. శాయన్న పంతులు కిచ్చి చేతులు జోడించేడు — "శానొద్దులైపోయింది, పంతులూ!" అంటూ.

"పోనీ! ఫరవాలేదు" అని పంతులు యువకుడి వైపు తిరిగి, "మావాడికి స్కూల్లో ఫస్టు మార్కులు రాకపోయినా బాగానే వస్తాయి. బీదవాళ్లం స్కాలర్ షిప్ ఇయ్యమంటే వెనకబడిన జాతులవాళ్ళ కిస్తామన్నారు. నేను వెనకబడిన జాతులవాళ్ళ చావులకు కర్మలు చేయిస్తున్నాను. కాని వెనకబడిన జాతి కాదుట. ఏం చదువులో!" అంటూనే రొంటినుంచి బీడీల కట్ట తీసి ఒకటి నోట్లో పెట్టుకొని, వెనక్కు తిరిగి శాయన్న చేతిలో ఒక బీడీ ఉంచి, "అగ్గిపెట్టె ఉందిరా?" అన్నాడు.

శాయన్న దీపం తీసుకొచ్చేడు. పంతులు బీడీ అంటించుకొని ముందుకు సాగిపోయాడు.

శరీరంలోని బలహీనతతో, మనసులోని వ్యథతో యువకునికి కళ్లు తిరుగుతూన్నట్లనిపించింది. అలాగే అడుగులో అడుగు వేసుకుంటూ హాస్పిటల్‌లోకి వెళ్లేడు.

పది రోజుల ముందు తన భార్య రూపానికీ, ఇప్పటికీ భేదం స్ఫురించి అతని గుండె కలుక్కుమంది. సామానులన్నీ ఒక బుట్టలో మూట కట్టేడు. క్షణ క్షణానికి ఎక్కువైపోతూన్న ఆమె దుఃఖానికి ఆ చోటు విడిస్తే కాని ఉపశమనం కలగదని ఆమెను తీసుకొని వార్డులోంచి బయటకు నడిచేడు. అయినా ఖాళీ మంచానికి బిగించిన వెనుదిరిగి చూసే ఆమె చూపులను తెంపడం అతనికి సాధ్యం కాలేదు. నాలుగడుగులు ముందుకు వేసినట్లే వేసి ఆమె మంచం దగ్గరకు పరుగెత్తి మీదపడి భోరుమని ఏడ్చింది.

"లే, పార్వతీ! ఇక్కడింకేం లేదు." అతను చేయి అందించేడు.

బయటికి వెడుతూంటే డాక్టరు పిలిచి డెత్ సర్టిఫికెట్ ఇచ్చేడు. పనసపండులాంటి పిల్లవాణ్ణి తెచ్చి చివరకు కాగితంతో తిరిగి వెడుతున్నామని అనిపించి అతని కళ్ల వెనక జలాశయం మరోసారి పొంగింది.

హాస్పిటల్ బయట ఒకే రిక్షా ఉంది. అందులో ఒక అతను వెనక్కు జేర్లబడి పడుకొన్నట్లుగా కూర్చున్నాడు. ఇంకొక అతను పక్కగా నిలబడ్డాడు. రిక్షావాడు గేటు పక్క కూర్చొని సిగరెట్ తాగుతున్నాడు.

"ఇటువంటి రోగం వచ్చినప్పు డెవడొస్తాడోయ్! ఒళ్లమ్ముకొని బతికింది. వేలకు వేలు సంపాదించింది. ఒక్క రోజు నన్నాదరించిన పాపాన బోయిందా నేను దగ్గర బంధువునైనా? దాని చర్మపు మెరుపు చూసి నోటు విసిరినవాడు అది పశూచి వార్డులో ఉండగా వస్తాడా? తీరా రోజూ నేను దాని పక్కను కూర్చొని



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదీన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాన్నూ, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ ...గాయుతు 12 మాసములలోనూ మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1–25 పైసలకుమాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపగలము. వివరములు మా ఫూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTSHI (A.P.W.)**
**POST BOX NO. 86, JULLUNDUR CITY.**


# చావు నడిపే జీవితం

సేవ చేస్తూంటే ఏమైనా బంధుత్వం బంధుత్వమే అనుకుంది. కాని దానికి నేను కడుపుకు చాలిన తిండి కూడా లేక ఏడ్చిన రోజు గుర్తుకు రాలేదు. అంతే! ఎవడి అవసరం వాడిది." రిక్షాలో కూర్చున్నతను మాట్లాడుతూ దగ్గుతెర వచ్చి ఆగిపోయాడు. ఉచ్చారణచూస్తే కొద్ది మత్తులో ఉన్నాడేమో అనిపిస్తోంది. జేబులోంచి సిగరెట్ పెట్టెతీసి నోట్లో సిగరెట్ పెట్టి పెట్టె విసిరేశాడు. పక్క నిలబడ్డ అతను వెంటనే అగ్గిపుల్ల గీసి అతని సిగరెట్ అంటించాడు. అతను రెండు దమ్ములాగి తిరిగి అన్నాడు: "ఆ ముండ నేన్నిజంగానే ప్రేమతో సేవ చేస్తున్నాననుకుంది. కాని వారసుడుగా ఆమె డెత్ సర్టిఫికెట్ కోసం ఎదురు చూస్తున్నానని తెలుసుకోలేదు." వికృతంగా నవ్వేడు. మళ్లీ దగ్గు తెర వచ్చింది. చేతిలో సిగరెట్ క్రింద పడి పోయింది.

"పిలిచేరా, అయ్యా!" మరో కంఠం విని యువకుడు ఉలిక్కిపడి చూసేడు.

"అవును" అన్నాడు రిక్షాలో మనిషి. "ఇప్పుడేకామె చనిపోయింది. ఆమెన్ను తీసుకొని పోవాలి. ఏమిమ్మన్నావ్?"

"పదేను రూపాయ లిప్పించండి!" అన్నాడు వాడు

"ఇతనెవరు? కొంపతీసి శాయన్న భార్య అన్న రాములు కాదు కదా!" ఆశ్చర్యపోయాడా యువకుడు.

"పదిహే నెందుకోయ్? మీ రేటు పిల్లలకు మూడూ, పెద్దవాళ్లకు అయిదూ కదా?"

"గట్లా అనకండి!"

"సర్లే! ఎనిమిది రూపాయలు తీసుకో. తొందరగా తీసుకెళ్లాలి."

"పోయే! మన తోపుడు బండి తీసుకొనిరా" రాములు తన వెనకనున్న స్త్రీని ఉద్దేశించి అన్నాడు బహుశా ఆమె అతని భార్య కావచ్చు. ఆమె వెనుదిరిగి వెళ్లింది.

"ఈ రాములుగా డప్పుడే ఏడనుంచొచ్చేడు?" అప్పుడే వచ్చిన శాయన్న ముఖంమీద ఆశాభంగం సేరుకుపోయింది.

'అయితే వాళ్ళకీరోజూ తిండి దొరకలేదన్న మాట' అనుకున్నాడు యువకుడు. పోనీ, ఏమన్నా ఇద్దామని జేబు తడిమిచూస్తే సరిగా అర్ధరూపాయి ఉంది.

రిక్షా ఒకటి వచ్చి అతని ముందు నిలబడింది.

రిక్షావాడు ప్రశ్నార్థకంగా అతని ముఖంలోకి చూసేడు.

"సుల్తాన్ బజార్ పార్కు."

"ఆఠాణా దేదో!"

యువకుడు తల ఆడించేడు. రిక్షావాడు రిక్షా దిగి టాపు వెనక్కు తీసేడు. ఇద్దరూ రిక్షా ఎక్కేరు. రిక్షా కదిలిపోయింది

రోడ్డు పక్కనున్న కసాయి దుకాణంలోంచి వస్తూన్న అల్లల్లాడుతూన్న కిరసనాయిలుదీపంకాంతిలో రోడ్డుమీద ఎముకముక్క కోసం రెండు కుక్కలు దెబ్బలాడుకుంటున్నాయి. ఎముకముక్క సిమెంటు రోడ్డుమీద పడి గలగలా చప్పుడవుతూంది. ★





కోతలు
గాయములు
ఎక్జిమా
తీట
పాదముల ఒరిపిడి
బొబ్బలు
వ్రణములు
మొటిమలు
కాల్లు పగైలంతు




క్లోరోఫిల్ కలిపినది